# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక






సంపుటి : 01 | సంచిక : 84 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం, 20 ఫిబ్రవరి 2026 | పేజీలు : 4




# అమ్మల చెంతనే.. చిన్నారులు

- కలెక్టరేట్‌లో శిశు సంరక్షణ కేంద్రం
- ప్రారంభించిన కలెక్టర్, డీసీపీ
- సంతోషాన్ని వ్యక్తం చేసిన మహిళ ఉద్యోగులు

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** చిన్నపిల్లలు ఉన్న మహిళలు ఆఫీసులకి వెళ్లాలంటే.. తమ పిల్లల్ని నెలకు వేల రూపాయలను ఖర్చు చేస్తూ డే కేర్ సెంటర్లో వదిలి వెళ్లడం మనం చూస్తూనే ఉంటాం.. అంతా ఖర్చు చేసిన కూడా... అక్కడ తమ పిల్లలు ఎలా ఉన్నారో అని అమ్మ మనసు టెన్షన్ పడక తప్పదు.. మరి కొంత మంది మహిళా ఉద్యోగులు తమ పిల్లలను అమ్మమ్మ, నానమ్మ దగ్గర వదిలి రావడం తప్పని పరిస్థితి.. విధుల్లో నిమగ్నం అయిన ప్పటికీ పాపం ఆ తల్లి మనసు తమ చిన్నారి మీదకు లాగకుండా ఉండదు. ఆలాంటి తల్లుల బాధను తీర్చాలని... వారు పని చేస్తున్న ఆఫీస్ లోనే తమ బిడ్డలను చూసుకునే వెసులుబాటు కల్పించాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆలోచించారు. కార్పొరేట్ స్థాయిలో ఉన్న ఈ అవకాశం... ఇప్పుడు జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల్లో విధులు నిర్వహించే మహిళా ఉద్యోగులకు కూడా అందజేశారు. 5 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలను మహిళా ఉద్యోగులు ఆఫీస్‌కు వచ్చేటప్పుడు తమ తో పాటు తమ చిన్నారులని కూడా తీసుకవచ్చి వారిని సంరక్షించేందుకు కలెక్టరేట్ లోని గ్రౌండ్ ఫ్లోర్ లోని G4 లో శిశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిశు సంరక్షణ కేంద్రాన్ని బుధవారం డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. కేంద్రంలో చిన్నారులు ఆడుకునేందుకు ఏర్పాటు చేసిన అట వస్తువుల పరికరాల్లో చిన్నారులు సంతోషంగా ఆడటం చూసి కలెక్టర్, డీసీపీ సంతోషాన్ని వ్యక్తం చేశారు.





# ఇదే స్ఫూర్తితో పనిచేయండి..

రానున్న రోజుల్లో ఇదే జోష్ తో.. స్ఫూర్తితో పని చేయాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ రాష్ట్ర పెద్దలకు సూచించారు. పంచాయతీ, మున్సిపల్ పోరులో పార్టీ మంచి ఫలితాలు సాధించడంతో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు ఢిల్లీ అధిష్టానం పెద్దలను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వానికి అధిష్టానం పెద్దలు దిశా నిర్దేశం చేశారు.




# బ్రాండింగ్, మార్కెటింగ్, సేల్స్ పెరగాలి

**ఇక్కత్ కళాకారుల జీవనోపాధి మెరుగు పడాలి**

**ఎల్లంలకి గుర్తింపు రావాలి**

**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ, మన చౌరాస్తా : ఇక్కత్ చేనేత కళాకారుల జీవనోపాధి మెరుగుపరచడానికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. యునైటెడ్ వే హైదరాబాద్ (యూడబ్ల్యూహెచ్), పెర్నోడ్ రిచార్డ్ ఇండియా ఫౌండేషన్ (పీఆర్ఐఎఫ్)లు కలిసి చేనేత మహిళా ప్రావిణ్య త శిక్షణ కార్యక్రమాన్ని ఎల్లంల లోని వివర్స్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ.. జనగామలో కూడా ఇక్కత్ మార్కెటింగ్ పెరగాలన్నారు. మహిళలు కొత్త విషయాలను నేర్చుకోవడం లో ఆసక్తి చూపుతారన్నారు. మార్కెట్ లో ఉన్న డిమాండ్ కి తగ్గట్టుగా కొత్త కొత్త డిజైన్లను నేర్చుకుని వ్యాపార రంగంలో రాణించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా చేనేత కళాకారులకు రుణాలను మంజూరు చేస్తామని... సద్వినియోగం చేసుకొని... వ్యాపార రంగాన్ని విస్తరించుకోవాలన్నారు. బ్రాండింగ్, మార్కెటింగ్, సేల్స్ మొదలగు అంశాల్లో మార్పులు రావాలన్నారు. మిగతా వారికి స్ఫూర్తి కలిగేలా ఈ గ్రామ మహిళ చేనేత కళాకారులూ చేనేత రంగం లో అభివృద్ధి చెందాలన్నారు. మనకు ఉన్న కళలతో మన ఊరి లోనే వ్యాపారాన్ని ఎలా పెంచుకోవాలన్న టెక్నిక్స్ తెలుసుకుంటే ఉపాధి కోసం ఎక్కడికో వెళ్లి కష్ట పడాలిసిన అవసరం రాదన్నారు. కార్యక్రమంలో 50 మంది ప్రీలూమ్, 40 మంది లూమ్, 20 మంది నేచురల్ డైయింగ్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు, 77 మంది వృద్ధులు, ప్రత్యేక సామర్థ్య ధారులకు మోధా పెడల్ లిఫ్టింగ్ మెషిన్లు పంపిణీ చేశారు. 500 మంది చేనేత కళాకారులకు కంటి స్క్రీనింగ్ చేసి 400 మందికి కళ్లద్దాలని అందజేశారు. సమావేశంలో పద్మశ్రీ చింతకింది మల్లేశం, యుడబ్ల్యూహెచ్ సీఈఓ రేఖా శ్రీనివాసన్, రిటైర్డ్ బ్రిగేడియర్ గణేశం పల్లె, డిజైనర్ కొండా కవితా రెడ్డి, పీఆర్ఐఎఫ్ నుంచి స్మృతి పటార్, లోవిష్ మల్హోత్రా, సొసైటీ ప్రెసిడెంట్ బిర్రు వెంకటేశం, శ్రీ రాములు పాల్గొన్నారు.



# ఘనంగా స్వయం పాలన దినోత్సవం

**దేవరుప్పల, మన చౌరాస్తా** : మండలంలోని కడవెండి గ్రామ ప్రాథమిక పాఠశాలలో నేడు స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల బాధ్యతలను స్వీకరించి పాఠశాల నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు. బడి గంటల మోగింపు నుండి హాజరు నమోదు, తరగతుల బోధన వరకు పాఠశాల వ్యవహారాలన్నింటినీ విద్యార్థులే నిర్వహించారు. పాఠశాల వాతావరణం అహ్లాదంగా, ఉత్సాహభరితంగా మారి, చిన్నారుల్లో స్పష్టమైన నాయకత్వ లక్షణాలు ప్రతిఫలించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు బుర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో సమయపాలన, క్రమశిక్షణ, బాధ్యతాభావం పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పాఠశాల నిర్వహణ ఎంత బాధ్యతాయుతమైన పని అన్నది విద్యార్థులు ప్రత్యక్షంగా అనుభవించారని తెలిపారు. ఉపాధ్యాయుల పట్ల గౌరవభావం కూడా మరింత పెరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తాము గురువుల స్థానంలో నిలబడినప్పుడు ఎంత శ్రద్ధ అవసరమో తెలిసిందని తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఎంఈవోగా మణికంఠ, హెడ్మాస్టర్ గా శివ, పిఈటిగా రాజు, ఉపాధ్యాయులుగా ప్రత్యూష, సుష్మత, శ్రీకృతి, అశ్విత్, వర్షిత వ్యవహరించారు. ఉపాధ్యాయినులు పద్మాదేవి, భాగ్యలక్ష్మి, ప్రేమలత, మౌనిక తదితరులు పాల్గన్నారు.

# చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌కు సన్మానించి యాదవ సంఘం నాయకులు

**జనగామ, మన చౌరాస్తా** : జనగామలో కొత్తగా ఎన్నికైన చైర్ పర్సన్ కడకంచి బాలమణి, వైస్ చైర్మన్ భూషపర్వతాలు, కౌన్సిలర్ మామిడాల రజిత రాజులను యాదవ సంఘం నాయకులు సన్మానించారు కార్యక్రమంలో కానుగంటి ముత్తయ్య యాదవ్, పోతర్ల వినోద్ బాబు, ఆవుల భాస్కర్, ఆవుల శ్రీనివాస్, కూకట్ల కాశినాథ్, గంగుల మల్లయ్య, కూకట్ల ఉప్పలయ్య, శారజీ బాబు, రాపోతుల అశోక్ కూకట్ల శ్రీకాంత్, కానుగంటి మధు, కానుగంటి సందీప్, పోతర్ల చరణ్, రాపోతుల ఆంజనేయులు, బండి రాజు, పోతర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.







# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు భీమదేవరపల్లి విద్యార్థిని

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా** : మండలం కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం భీమదేవరపల్లిలో 8వ తరగతి చదువుతున్న జి శ్రీవాణి కరాటే జూనియర్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. హనుమకొండ జివిఎస్ స్టేడియంలో పాలకుర్తి పాపయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే పోటీలలో శ్రీవాణి అద్భుత ప్రతిభ కనబరిచి విజయం సాధించింది. దీంతో ఆమె సీఎం కప్ సెకండ్ ఎడిషన్ 2026 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు. భీమదేవరపల్లి మండలం నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన శ్రీవాణిని ఎంపీడీవో వీరేశం, ఎంఈఓ సునీత రాణి, కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, శ్యామ్, మోహన్, చంటి, శారదా, రవళితో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్ సాధించాలని వారు శ్రీవాణికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయంతో భీమదేవరపల్లి మండలానికి గర్వకారణంగా నిలిచిందని విద్యా వర్గాలు పేర్కొన్నాయి.

# పుట్టిన రోజు సందర్భంగా అన్న ప్రసాద వితరణ

**జనగామ, మన చౌరాస్తా** : జనగామకు చెందిన గుర్రపు షణ్ముఖ ప్రియ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు గురువారం జనగామ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకి అన్న ప్రసాద వితరణ చేపట్టారు. జనగామ అమ్మ క్యాంటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న షణ్ముఖ ప్రియాకు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు అమ్మ పౌండేషన్ తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గుర్రపు అనిల్ కుమార్, స్వప్న, బిట్ల భానుప్రియ, బిట్ల అరుంధతి, ఏలా హరినాథ్ రాపోలు రవి, నూనె ముంతల రాజశేఖర్, సానబోయిన లక్ష్మణ్, అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పండుగ నరేష్, బింగి నరసింహులు, మద్దెల కార్తీక్, ఎండి అఫ్రోజ్, చిన్న, కొయ్యడ విశ్వ, బ్లేస్సి తదితరులు పాల్గొన్నారు.



## ఈరన్న గుట్ట క్రషర్ అనుమతులు

# వెంటనే రద్దు చేయాలి

**కలెక్టర్ వినతిపత్రం అందజేసిన కోమళ్ల గ్రామస్తులు**

**జనగామ, మన చౌరాస్తా** : రఘునాథపల్లి మండలం కోమళ్ల గ్రామంలో ఉన్న ఈరన్న గుట్ట క్రషర్ అనుమతులు వెంటనే రద్దు చేయాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు ఆ గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పూర్తి విచారణ జరిపి నివేదికను అందజేయాలని జిల్లా మైనింగ్ శాఖ ఏడీ విజయ్ కుమార్ ను ఆదేశించారు. అనంతరం కోమళ్ల గ్రామ సర్పంచ్ వల్లాల అశోక్, మాజీ సర్పంచ్ బొల్లపల్లి మంజుల మధుసూదన్ మాట్లాడుతూ.. క్రషర్ నిర్వాహకులు కోమల్ల గ్రామ గత పాలక వర్గానికి తెలియకుండా కనీసం గ్రామసభ తీర్మానం లేకుండా 2023 సంవత్సరంలో నాటి తహసీల్దార్ నుంచి అక్రమంగా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్ ఓసీ)ను పొంది ప్రస్తుతం ఈరన్న గుట్ట వద్ద పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గత తహసీల్దార్ జారీ చేసిన 'ఎన్వోసీ' తేదీ కన్నా ముందుగానే నాటి సర్పంచ్ బొల్లపల్లి మంజుల నేతృత్వంలోని పాలకవర్గం 17 జూన్ 2019 న గ్రామ పరిధిలో ఉన్న పొట్టి గుట్ట, ఈరన్న గుట్టపై గ్రానైట్ క్వారీ, క్రషర్ కు సంబంధించి ఎలాంటి త్రవ్వకాలు జరపొద్దని గ్రామ సభలో తీర్మానం కూడా చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా క్రషర్ నిర్వాకులకు అక్రమంగా జారీ చేసిన ఎన్వోసీని వెంటనే రద్దు చేయడంతో పాటు గ్రామ పాలక వర్గానికి తెలియకుండా దాన్ని జారీ చేసిన గత తహసిల్దార్ పై శాఖ పరమైన విచారణ చేపట్టి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నర్రా అశోక్, వార్డ్ మెంబర్లు నీల సంపత్, వెలిశాల లావణ్య, బంద మహేశ్వరి, బండి ప్రేమ్ కుమార్, కొరిపెల్లి శ్రీనివాసరెడ్డి, బంద ప్రవీణ్ తాళ్లపల్లి కుమారస్వామి, కన్నారపు ప్రభాకర్, బొల్లపల్లి అశోక్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులు



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండలం వంగరలోని డాక్టర్ పివి రంగారావు రెసిడెన్షియల్ బాలికల గురుకుల విద్యాలయం లో సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. హుజురాబాద్‌కు చెందిన ట్రస్ట్ ప్రతినిధులు పదవ తరగతి చదువుతున్న 71 మంది విద్యార్థులకు పరీక్ష నిర్వహించి, ప్రతిభ కనబరిచిన మొదటి పది మందికి శంకర్ నారాయణ డిక్షనరీలను బహుమతిగా అందజేశారు. ఈ బహుమతులను ట్రస్ట్ నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్, పాఠశాల ప్రిన్సిపాల్ అఫ్రీన్ సుల్తానా మరియు ఉపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, గత సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా మండల టాపర్ తమ విద్యాలయం నుంచే రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలను చేరాలని సూచిస్తూ ట్రస్ట్ సేవలను అభినందించారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన ఎం చరణీ, బి స్వప్నిక, డి అభిజ్ఞ, జి అక్షయ, ఎం రాజలక్ష్మి, బి అలేఖ్య, ఎం వైష్ణవి, టి బిందు శ్రీ, జి సాయి శ్రీ, ఎస్ సాయి హర్షలను ఉపాధ్యాయ బృందం అభినందించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ తొలగింపు మానుకోవాలి

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అంబేద్కర్ సంఘం మండల శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విగ్రహం మండల ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా, సామాజిక చైతన్యానికి కేంద్రంగా నిలిచిందని సంఘం నాయకులు పేర్కొన్నారు. వివిధ కుల, ప్రజా, మహిళా, ఉద్యోగ సంఘాలు, రాజకీయ పార్టీలు ఎన్నో నిరసనలు, పోరాటాలు నిర్వహించిన చారిత్రక స్థలంగా ఈ విగ్రహ ప్రాంగణం గుర్తింపు పొందిందని వారు తెలిపారు. అయితే రోడ్లు మరియు భవనాల శాఖ (జాతీయ రహదారులు) అధికారులు విగ్రహాన్ని తొలగించేందుకు చర్యలు వేగవంతం చేస్తున్నారని ఆరోపించారు. విగ్రహాన్ని యథాస్థానంలో ఉంచాలని మంత్రి, జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో మరియు సంబంధిత అధికారులను పలుమార్లు కలిసి విజ్ఞప్తి చేసినప్పటికీ స్పష్టమైన హామీ లభించలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో తదుపరి కార్యాచరణపై చర్చించి నిర్ణయం తీసుకోవడానికి ఫిబ్రవరి 20, శుక్రవారం ఉదయం 11 గంటలకు ముల్కనూర్‌లోని ఎస్ఆర్‌టీ కళాశాలలో సమావేశం నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రకటించింది. రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి పౌరుడు, అంబేద్కర్ ఆశయాలను నమ్మే ప్రతి ఒక్కరూ సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలు తెలియజేయాలని కోరింది. ఈ ప్రకటనను అంబేద్కర్ సంఘం మండల శాఖ కన్వీనర్లు బొల్లంపల్లి రాజు, ఎల్తూరి ప్రేమ్ రాజ్ విడుదల చేశారు.

మల్లికార్జున్ రెడ్డిని పరామర్శించిన

# కల్వకుంట్ల కవిత

**పాలకుర్తి, మన చౌరాస్తా :** సాక్షి తెలంగాణ స్టేట్ బ్యూరో కల్వల మల్లికార్జున్ రెడ్డి మాతృమూర్తి మధురమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారి స్వగ్రామం జనగామ జిల్లా పాలకుర్తి మండలం ముత్తారం వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాసేపు వారితో ముచ్చటించారు. వారి వెంట తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు మాధవి తదితరులున్నారు.





# హుస్నాబాద్ ఆర్టీసీ జేఏసీ పోరుబాట

హుస్నాబాద్, మన చౌరాస్తా : ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం చలో సెక్రటేరియట్ పోస్టర్ ఆర్టీసీ జేఏసీ ఆధ్యరంలో గురువారం తెల్లవారుజామున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఆర్టీసీ కార్మికులందరూ పాల్గొని మన ఆత్మగౌరవం కోసం, కార్మికుల సమస్యల కోసం చలో సెక్రటేరియట్ కార్మికుల సమస్యలపై ఈనెల 24న సచివాలయం ముట్టడి కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామని తెలిపారు. ఆర్టీసీ కార్మికులు ఉద్యోగస్తులు పాల్గొని మన హక్కులు, మనకు రావాల్సిన బకాయిలు, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి, ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి, ఎలక్ట్రికల్ బస్సులు ప్రభుత్వం కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇవ్వాలి, రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు చెల్లించాలి, మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి, అన్ని కేటగిరిలో పనిచేస్తున్న ఉద్యోగాలకు పని భారం తగ్గించాలి, ప్రభుత్వం మహాలక్ష్మి పథకం అమలుకు ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలి, ట్రేడ్ యూనియన్లకు పునర్దించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు విఆర్ఎమ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కే.ఎస్,చారి సురేష్, భాస్కర్ , శైలజ, రాజేశ్వరి, సునీత, శ్రీశైలం, కార్మికులు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానం



**జనగామ, మన చౌరాస్తా :** శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం చిల్పూర్ గుట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి పోస్టరు, బ్రోచర్ ఆవిష్కరణ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. అదరపు కలెక్టర్ పింకీస్ కుమార్ ను దేవాలయ కార్యనిర్వాహణాధికారి బి. లక్ష్మి ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ కే మోహన్, అర్చకులు బి రవీందర్ శర్మ, ఎస్ కృష్ణమాచార్యులు సత్కరించారు. బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించారు. కలెక్టర్ బ్రహ్మోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించారు.

# ప్రతి ఇంట్లో ఒక ఛత్రపతి శివాజీ ఉండాలి




**భీమాదేవరపల్లి, మన చౌరాస్తా :** మండలంలోని రంగయ్యపల్లి లో ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జిమ్మలా శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా పృథ్వీరాజ్ గౌడ్ మాట్లాడుతూ ఏ పేరు వింటే శత్రువుల గుండెల్లో వణుకు పుడుతుందో.. ఏ పేరు చెప్తే యువత నూతన ఉత్సాహం ఉరకలు వేస్తుందో.. ఆ పేరే చత్రపతి శివాజీ మహారాజ్.. ఔరంగజేబ్ ను మట్టి కురిపించిన యోధుడు ఆయన కేవలం ఒక రాజు మాత్రమే కాదు. అంతకుమించి సనాతన ధర్మాన్ని కాపాడడానికి పుట్టిన ఒక యుగపురుషుడని కొనియాడారు. ప్రతి ఒక్కరిలో ఒక శివాజీ మేలుకోవాల్సిన సమయం ఇది. ఇంటికి ఒక శివాజీ ఉండాలని. ఐక్యతతో ధర్మాన్ని కాపాడుకుందాం అని కోరుకుంటూ ప్రతి ఒక్కరికి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆ మహా వీరునికి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ మండల రజిని మహేష్, దొంగల కొమురయ్య, సింగం రాజేందర్, సంజయ్, గ్రామ పెద్దలు యమ రాములు, బోడ సారయ్య, వాలపాదసరి బుచ్చయ్య, ఆదిత్య, అంజి, హరి కిషన్, శ్రీకాంత్, అలీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు 20 శాతం బడ్జెట్ కేటాయించాలి




**జనగామ, మన చౌరాస్తా :** ప్రభుత్వం రాబోయే బడ్జెట్ లో విద్య కు 20 శాతం నిధులు కేటాయించాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు, విద్యావేత్త ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో స్థానిక స్కాలర్స్ పాఠశాల గ్రౌండ్ లో సాదిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థి గర్జన బహిరంగ సభ లో ఆయన ఆన్ లైన్ లో విద్యార్థునులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమావేశానికి సాదిక్ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్ట్ న్యాయవాది సాదిక్ అలీ అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. కొఠారి కమిషన్ విద్యకు 30% మొత్తం బడ్జెట్ లో కేటాయించాలని చెప్పినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత 75 ఏళ్ళు గా పట్టించుకోకుండా ప్రజలను మోసం చేసుకుంటూ వచ్చాయన్నారు. ముఖ్యఅతిథి గా పాల్గొన్న విద్యా పరిరక్షణ రాష్ట్ర నాయకులు ఏ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ.. విద్యా రంగానికి బడ్జెట్ అతి తక్కువ కేటాయించడం చాలా దుర్మార్గమైన విశయం గా అభివర్ణించారు. మాజీ శాసన సభ్యులు సి హెచ్ రాజా రెడ్డి మాట్లాడుతూ.. విద్య ప్రాముఖ్యత ను నేటి పాలకులు గుర్తుంచడం లో విఫలం అయ్యారని ఇప్పటికైనా గుర్తుంచి విద్యకు 20శాతం బడ్జెట్ కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు, డాక్టర్ రాజమౌళి, జరసం బాద్యులు జి కృష్ణ, ఏకశిల ప్రిన్సిపాల్ నళిని పాల్గొన్నారు.

# wanted

## విలేకరులు కావలెను




మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

**manachourasta@gmail.com**

**8555800812** **9676400812**

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**